


పింగళి వెంకయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి కాకినాడరూరల్

జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య వర్థంతి సందర్భంగా పలువురు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో వెంకయ్య వర్థంతిని నిర్వహించారు. వాకర్స్ జిల్లా కౌన్సిలర్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడారు. గాంధీజీ ఆధ్వర్యంలో పింగళి రూపొందించిన త్రివర్ణ పతాకం 1948 జూలై 22న జాతీయ పతాకంగా భారతజాతి స్వీకరించిందన్నారు. జీవితాంతం దేశం కోసం, స్వాతంత్రం కొరకు పోరాడిన నేత పింగళి వెంకయ్య అన్నారు. 1963 జూలై 4న ఆయన మరణించారన్నారు. జాతీయ పతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవి పింగళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో శిరీష , చింతపల్లి సుబ్బారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను కొనసాగించాలని

జీడిపిక్కల ఫ్యాక్టరీ వద్ద సిఐటియు ధర్నా

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కార్మికులను కొనసాగించాలంటూ చిన్నంపేట శివారు జీడిపప్పు ఫ్యాక్టరీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగుల ఈశ్వరరావు మాట్లాడారు. జీడిపిక్కల ఫ్యాక్టరీలో 1,200 మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. యాజమాన్యం జీడిపిక్కలు దొరకడం లేదని, ఇతర కారణాలు చెబుతూ కార్మికులను తొలగించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. లే ఆఫ్ ప్రకటించి అనంతరం యంత్రాలతో ఫ్యాక్టరీని కొనసాగించేందుకు యాజమాన్యం కుట్ర పన్నుతోందన్నారు. కార్మికులను యథావిధిగా కొనసాగించాలన్నారు. కనీస వేతనం, ఇఎస్ఐ, పిఎఫ్, బోనస్ వంటి సౌకర్యాలకు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.వీరబాబు, పి.కనకదుర్గారావు, కె.చక్రధర్, ఎన్.వీరబాబు, పి.వరలక్ష్మి, జి.లక్ష్మి, కె.అపర్ణ, ఎం.జయలక్ష్మి, కె.అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

దిగొచ్చిన యాజమాన్యం

సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు చేసిన ఆందోళనకు చిన్నింపేటలోని జీడిపిక్కల ఫ్యాక్టరీ యాజమాన్యం దిగొచ్చింది. చెన్నయ్ నుంచి ఫ్యాక్టరీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ యూనియన్ నాయకులతో చర్చలకు వచ్చారు. ఫ్యాక్టరీ లే ఆఫ్ ప్రకటించేది లేదని వారు రాత పూర్వకంగా హామీ ఇచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వేతన పెంపు వర్తించేలా, నెలకు నాలుగు రోజులపాటు వేతనాలతో కూడిన సెలవులు కూడా ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈ చర్చల్లో సిఐటియు తుని కార్యదర్శి నెక్కల్ల శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి ఆకలపాటి సోమరాజు, జనసేన జిల్లా కార్యదర్శి ఎన్.రామకృష్ణ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు



కార్మికులకు అంగీకార పత్రం అందిస్తున్న యాజమాన్యం





కౌలురైతు భార్యను పరామర్శిస్తున్న కౌలురైతు సంఘం నాయకులు వల్లు రాజబాబు(ఇన్‌సెట్‌లో శ్రీనివాసరావు)

పటవలలో కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - తాళ్లరేవు

వ్యవసాయం కలిసిరాక, అప్పుల బాధ తాళలేక పటవల పంచాయతీ ఇబిసి కాలనీకి చెందిన కౌలురైతు బావిశెట్టి శ్రీనివాసరావు(43) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు శ్రీనివాసరావు ఐదేళ్లుగా మూడు ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. దీని కోసం పలుచోట్ల అప్పులు చేశాడు. అప్పులు తీర్చేదారి లేక మదనపడ్డాడు. అప్పుల నేపథ్యంలో కుటుంబ కలహాలు కూడా ఏర్పడ్డాయి. దీంతో శ్రీనివాసరావు తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఆదివారం ఎప్పటిలానే పొలానికి వెళ్లాడు. అక్కడ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన తోటి రైతులు, కూలీలు అతన్ని వెంటనే కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. అప్పటి నుంచి జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో మంగళవారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఆయనకు భార్య గంగాభవాని, ఇద్దరు కుమారులు ఉన్నారు. కోరంగి ఎస్ఐ పి.శ్రీనివాస్‌కుమార్, రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు పూర్తి స్థాయిలో తెలియాల్సి ఉందని వారు తెలిపారు.

బాధిత కుటుంబానికి రాజబాబు పరామర్శ

ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతు బావిశెట్టి శ్రీనివాసరావు కుటుంబాన్ని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మంగళవారం పరామర్శించారు. శ్రీనివాసరావు భార్య గంగాభవానితో మాట్లాడారు. వ్యవసాయం కోసం రూ.4లక్షల వరకూ అప్పులు చేశారని ఆమె తెలిపింది. దీంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని వాపోయింది. రాజబాబు మాట్లాడుతూ అన్నపూర్ణగా పేరుగాంచిన కాకినాడ జిల్లాలో ఇటీవల కాలంలో ఐదుగురు కౌలు రైతులు చనిపోయారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో సాగు భారమైందన్నారు. ఫలితంగా కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. కౌలు రైతు ఆత్మహత్య చేసుకుంటే పరిహారం ఇవ్వకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారన్నారు. కుటుంబ కలహాల వల్ల చనిపోయారని నమోదు చేసుకుని బాధిత కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారన్నారు. కుటుంబ కలహాలు ఏ కారణం వల్ల వచ్చినవో కూడా విచారణ చేయాలన్నారు. కుటుంబ కలహాలు అంటూ సింపుల్‌గా మూసేయడం సరైన పద్ధతి కాదన్నారు. బావిశెట్టి శ్రీనివాసరావు కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.



సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికారులు

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

అధికారులకు కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో జూనియర్ కళాశాలల్లో చేపట్టిన నాడు-నేడు పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో ఉన్న 14 జూనియర్ కళాశాలల్లో చేపట్టిన నాడు-నేడు పనుల పురోగతిపై ఇంటర్మీడియట్ అధికారులు, ప్రిన్సిపల్స్, సమగ్ర శిక్ష అభియాన్ ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో నాడు-నేడులో భాగంగా 14 జూనియర్ కళాశాలల్లో అదనపు తరగతి గదులు, ఎలక్ట్రిఫికేషన్, ఆర్ఓ ప్లాంట్, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టామన్నారు. ఇంటర్మీడియట్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని పనులను పూర్తి చేయాలన్నారు. విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్, డ్రాపౌట్లపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ఐఓ జివి.నూకరాజు, సమగ్ర శిక్ష అభియాన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ నటరాజన్, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా

ప్రజాశక్తి - కాజులూరు

సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. మంగళవారం చేదువాడలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటా పర్యటించి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రభుత్వం రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. మిగిలిన అర్హులనూ గుర్తించి పథకాలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఆయన వెంట జడ్‌పిటిసి సభ్యులు వెంకటసుబ్బారావు, ఎంపిపి మాత భారతి, సర్పంచ్ గంజా దేవి, బిసి సెల్ మండల అధ్యక్షులు ఏసురాజు, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఒ రత్నరాజ్ తదితరులున్నారు

ఫాగింగ్ యంత్రాలు అందజేత


ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

మండలంలో పలు గ్రామాలకు మంజూరైన ఫాగింగ్ యంత్రాలను రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ డి.శ్రీలలిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దొరబాబు మాట్లాడుతూ దోమల నివారణ కోసం ప్రభుత్వం ఈ యంత్రాలను అదించిందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయా గ్రామాల సర్పంచులకు దొరబాబు సూచించారు. ఉండూరు, కాపవరం, పవర, మాధవపట్నం, బోయినపూడి, వేట్లపాలెం, జి.కొత్తూరు, జి.మేడపాడు గ్రామాల సర్పంచులకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంపిడిఒ కార్యాలయం ఎఒ విప్పర్తి వీరసాయిబాబు, ఇఒపిఆర్‌డి హరికృష్ణ సత్యారెడ్డి, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'డయల్ యువర్ కలెక్టర్'

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - కాకినాడ



డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో నమోదైన సమస్యల పరిష్కారనికి కృషి యేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఉదయం 1030 గంటల నుంచి 11.30 గంటల వరకూ డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. వివిధ మండలాల నుంచి 12 మంది విద్య, ఉపాధి, భూ సర్వే, భూ సమస్యలు, డ్రెయినేజీ, సిసి రోడ్లు వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల్ని నేరుగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అధికారులు డయల్ యువర్ కలెక్టర్ కార్యాలయంలో నమోదైన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు టిడిపి బస్సు యాత్ర

ప్రజాశక్తి - పెద్దాపురం

టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్ర ఈనెల 5న పెద్దాపురంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు ఇంటి నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతుందని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. మరిడమ్మ అమ్మవారి దర్శనం అనంతరం ఈ యాత్ర మున్సిపల్ సెంటర్, మెయిన్ రోడ్, దర్గా సెంటర్ మీదుగా మండలంలోని గుడివాడ, సిరివాడ, కాండ్రకోట, మరలావ, తిరుపతి, చంద్రమాంపల్లి, దివిలి, పులిమేరు, గోరింట, వడ్లమూరు, జి.రాగంపేట మీదుగా సామర్లకోట చేరుకుంటుందన్నారు.

ఎక్కువ ఓటర్లుంటే డోర్ నెంబర్ల మార్పు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్


ఒక కుటుంబంలో పది మంది కంటే ఎక్కువ ఓట్లు ఉంటే వారి కుటుంబ సంఖ్యలను నిర్ధారించి డోర్ నెంబర్లను మార్చాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏటిమోగలో ఇంటింటా ఓటర్ల సంఖ్య గుర్తింపు కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఓటర్లను గుర్తించి వారిని అవసరాన్ని బట్టి డోర్ నెంబర్లు మార్చాలని టౌన్ ప్లానింగ్ అధికారి హరిదాసుని ఆదేశించారు. అనంతరం స్మార్ట్ సిటీ హాల్లో ఎఇఆర్ఒఎస్, బిఐఒఎస్, సూపర్‌వైజర్లతో ఎలక్షన్ నిమిత్తం సమీక్ష నిర్వహించారు. వంద సంవత్సరాల వారు ఎవరైనా ఉంటే లిస్టును తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సమావేశం ఎడిసి.నాగనరసింహారావు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగర పరిధిలో చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పలు వార్డుల్లో చేపట్టారని, అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటారని దీన్ని జయప్రదం చేయాలని కమిషనర్ మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. పలు వార్డులో నిర్వహించిన జనన సురక్ష కార్యక్రమాలను ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ నేటి నుంచి నగర పరిధిలో 1ఎ, 8ఎ, 22ఎ, 29ఎ, 4ఎ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. సచివాలయ సెక్రటరీలు, సురక్ష టీం సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.

కార్టూ'నిజం'



ఎన్నికలప్పుడు... ఫ్రీగా ఇచ్చి అలవాటు చేసి.. ఆ తర్వాత ఐదేళ్లూ మన డబ్బంతా పిండేశారు గదరా...!!!!

ఘనంగా అల్లూరి జయంతి



శంకవరం మండలం పెద్దమల్లాపురంలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కన్వీనర్ రాజశేఖర్

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అల్లూరి జయంతిని నిర్వహించారు. కాకినాడలో అల్లూరి విగ్రహానికి కలెక్టర్ కృతికాశుక్లా పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కాకినాడ** జిల్లా గ్రంథాలయంలో గంగాధర్ మాస్టర్, మహిళా పాఠకులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆర్‌డిఒ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి ఆర్‌డిఒ ఎన్‌వివి.సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన బాలిక కళాశాల హాస్టల్‌లో అల్లూరి చిత్రపటానికి వార్డెన్ హేమ, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.వరహాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండో పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద గల అల్లూరి విగ్రహానికి దిశ డిఎస్‌పి బి.మెహర్ జయరాం ప్రసాద్ పూలమాలవేసి నివాళులర్పించారు. పిఆర్ డిగ్రీ బిఎ బ్లాక్ వద్ద నిర్వహించిన సభకు హిస్టరీ హెచ్ఒడి మలేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.చెన్నారావు ఇతర అధ్యాపకులు మాట్లాడారు. పిఆర్ బలుర ఉన్నతపాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి హెచ్ఎం ఎఎస్‌కె.ప్రేమ్‌జ్యోతి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.వరహాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు తదితరులు మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ నాయకులు జి.అభిషేక్, కె.కృపారాణి, రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.వరహాలు, సాహిత్, వాసు పాల్గొన్నారు. నాగమల్లితోట వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి కలెక్టర్ కృతికాశుక్లా, ఎంఎల్ఎలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి సతీష్‌కుమార్, అడిషనల్ ఎస్‌పి పి.శ్రీనివాస్, అడిషనల్ ఎస్‌పి(ఎఆర్) బి.సత్యనారాయణ సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **శంఖవరం** మండలం పెద్దమల్లాపురంలో సంత భవనం సమీపంలోని అల్లూరి జయంతిని నిర్వహించారు. సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించిన వీరుడు అల్లూరి అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా నేటికీ గిరిజనలు ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉన్నారన్నారు. సబ్ ప్లాన్ ఏరియాలోని గిరిజన సమస్యలు పరిష్కరించాలన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో ఉన్న 49 గిరిజన గ్రామాలకు ప్రత్యేక ఐటిడిఎను ఏర్పాటు చేయాలన్నారు. శంఖవరం నుంచి పెద్దమల్లాపురం వరకు తారు రోడ్డు వెంటనే వేయాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతంలో పండిస్తున్న పంటలకు సరైన మార్కెట్ కల్పించాలన్నారు. అల్లూరి స్ఫూర్తితో సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద మల్లాపురం సర్పంచ్ జి.నాగమణి, స్థానికులు పూసల బుసాల బాలరాజు, ఎం.దొంగబ్బాయ్, సత్తిబాబు, అప్పలకొండ, మధు, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యుడు బి.శివరాజు తదితరులు పాల్గొన్నారు. అన్నవరం పంపానది రోడ్డు బ్రిడ్జి దగ్గరలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మణికంఠ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. **కాకినాడరూరల్** తూరంగి, అల్లూరి సీతారామరాజు కాలనీలో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. అల్లూరిసీతారామరాజు కాలనీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ చింతపల్లి అజయ్‌కుమార్ అల్లూరి త్యాగాలను వివరించారు. రిటైర్డ్ మండల అధికారి కె.విశ్వనాథరెడ్డి, కార్మికనేత సబ్బతి ఫణేశ్వరరావు మాట్లాడారు. పెమ్మాడి గీతేశ్వర్ చేసిన ఏకపాత్రాభినయం అలరించింది. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు అడ్డూరి అవ్యక్త బహుమతులు అందించారు. బోట్స్‌క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్య నిర్వహించిన కార్యక్రమంలో గ్రంథాలయ విశ్రాంతి ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు మాట్లాడారు. ఇంద్రపాలెంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చింతపల్లి ఉదయ్‌భాస్కర్ అల్లూరి పోరాటాలు, త్యాగాలను వివరించారు. చిట్టూరి సాహిత్, అనసూరి తేజ, ఉమాశంకర్, ఎ.వాసుదేవ్, విజయ్‌కుమార్, కిరణ్ కుమార్, శివ పాల్గొన్నారు. స్థానిక నాగమల్లి తోట జంక్షన్‌లో ఉన్న సీతారామరాజు విగ్రహానికి అఖిల భారత క్షత్రియ మహాసభ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బుద్ధ రాజు త్రిమూర్తులు రాజు, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రామ్ మంతెన పూలమాలలు వేసి నివాళులర్పించారు. **సామర్లకోట** ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ డి.శ్రీలలిత, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఇఒపిఆర్‌డి క్రరి హరికష్ణ, ఎఒ వి.వీరసాయిబాబు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహశీల్దార్ కార్యాలయంలో డిటి ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని నిర్వహించారు. చిన్న వీధి బల్లమార్కెట్ ప్రాంతాల్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని నిర్వహించారు. సిపిఎం నాయకులు కరణం ప్రసాదరావు పాల్గొని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **యు.కొత్తపల్లి** మండలం నాగులపల్లిలో అల్లూరి చిత్రపటానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.అప్పారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు కె.నాగేశ్వరరావు, కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, సిహెచ్.నారాయణరెడ్డి, జి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలం కట్టమూరు మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.మాచారావు, వివిఎస్.జగన్నాథం, ఎల్.లక్ష్మి, పిఎస్‌సిఎస్ సిఇఒ పిఎస్‌విఎన్ ఆచార్యులు, ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు. **కోటనందూరులో** ఎంపిపి లగుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్ఎస్.శర్మ, ఇఒపిఆర్‌డి జి.అరుణకుమార్, ఎపిఒ ఎం.రామచంద్రరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. **తాళ్లరేవులో** పలు ప్రాంతాల్లో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రాయుడు సునీత అధ్యక్షతన జయంతి జరిగింది. పూలే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో తాళ్ళరేవు సత్యసాయి హైస్కూల్‌లో, జార్జిపేటలో నడింపల్లి సుబ్బరాజు ఆధ్వర్యంలో, ఇంజరంలో సర్పంచ్ ముద్దన వెంకటశివరామప్రసాద్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పట్టా ఆదినారాయణవర్మ, హెచ్ఎం నూకరాజు, ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, పద్మారావు, ఎ.బాబూరావు, జి.మల్లేశ్వరరావు, సత్యసాయి హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల పరిషత్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.అనుపమ, జడ్‌పిటిసి సభ్యులు దొమ్మేటి సాగర్, రాయుడు గంగాధర్, రత్నకుమారి, చలపతి, మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు. **ఏలేశ్వరం** మండలం భద్రవరంలో సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి.వీర్రాజు, కె.బుల్లయ్య, బి.నూకరాజు, రౌతు సత్యనారాయణ, సీలం ఎర్రయ్య, కొలిశెట్టి కొండలరావు, సామన బాబూరావు, టి.శ్రీను, సారిక,జ్యోతి, వీరబుల్లి పాల్గొన్నారు. **పెద్దాపురం** శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేపల శ్రీనివాస్, అల్లు ప్రసాద్, రేపాక ప్రసాద్, కౌన్సిలర్ వాసంశెట్టి గంగ, న్యాయవాదులు పెద్దాడ రవికుమార్, తట్టపర్తి సత్యనారాయణ, వ్యాపారవేత్తలు కొత్త వీరభద్రరావు, కొత్త కృష్ణ, బి.రాంకుమార్, ఎస్. ప్రసాద్, తాపీ పనివారు, సాగర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. **పిఠాపురంలో** మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ ఆధ్వర్యంలో పక్షుల మర్రిచెట్టు గ్రంథాలయం వద్ద అల్లూరి జయంతిని నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎన్ సూర్యనారాయణ అల్లూరి జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వి.గోపాలకృష్ణ, కె.హరికృష్ణ, అల్లం పాపారావు, కె.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న సీతారామరాజు విగ్రహానికి ఎస్ఎఫ్ఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షాకార్యదర్సులు శ్రీకాంత్, సిద్ధు మాట్లాడారు. నాయకులు లోవరాజు, వెంకటేష్, ప్రకాష్, శ్రీరామ్, పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** మల్లిసాలలో ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



కాకినాడలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...



ఏలేశ్వరంలో...



తాళ్లరేవులో...



రక్తదానం చేస్తున్న సిఐటియు నాయకులు

సిఐటియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ

అల్లూరి జయంతి సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో టీచర్స్ హోమ్‌లో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని రోటరీ క్లబ్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షులు జి.బేబిరాణి, జిల్లా అధ్యక్షులు శేషబాబ్జి పూలమాల వేసి నివాళులర్పించారు. బేబిరాణి మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అన్ని జిల్లాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. , ఇది ఒక అలవాటుగా కార్మికులు, యువత రక్తదానాన్ని ప్రోత్సహించాలన్నారు. అనంతరం శేషబాబ్జి మాట్లాడారు. సీతారామరాజు పోరాటానికి గుర్తుగా ఈ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సిఐటియు కార్మికుల సమస్యలపైనే కాకుండా, సామాజిక సమస్యలపై, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. గతంలో కోవిడ్ సమయంలో అందించిన సేవలను గుర్తు చేశారు. వివిధ రంగాలకు చెందిన 83 మంది రక్తదానం చేశారన్నారు. కార్మికుల కుటుంబ సభ్యులు సైతం రక్తదానం చేయడానికి ముందుకురావడం అభినందనీయమన్నారు. ఈ శిబిరాన్ని సామాజిక ఉద్యమకారుడు అయితాబత్తుల రామేశ్వరరావు, రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ నాయకులు కాశి బాలయ్య, జెవివి నాయకులు మేక సుబ్బారావు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రావతి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్ల ఈశ్వరి, చంద్రమళ్ల పద్మ, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రత్నరాజు, నేషనల్ హెల్త్ మిషన్ యూనియన్ నాయకులు గెద్దాడ సత్యనారాయణ, నీరజ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి ఎం.రమణ, ఇరిగేషన్ నాయకులు జి.చెల్లారావు, సిఐటియు నాయకులు పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, షేక్ పద్మ, రాజేశ్వరి, లలిత, మేరీ సమాధానం, ధనలక్ష్మి తదితరులు సందర్శించి రక్తదానం చేసిన కార్యకర్తలను అభినందించారు.



రక్తదానం చేస్తున్న సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షులు బేబిరాణి

నేరాలు ఘోరాలు

ఏడుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడిలో అమ్మ సూపర్ మార్కెట్ వెనుక గొడౌన్‌లో పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులను మంగళవారం అరెస్టు చేశామని ఎస్‌ఐ ఎస్‌కె.జానీభాషా తెలిపారు. వారి నుంచి రూ.12 వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. జూదాలు నిర్వహించినా, ఆడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి -మండపేట

తనను చంపేస్తానంటూ బెదిరింపులకు దిగారంటూ స్థానిక మఠం వీధిలో నివశిస్తున్న కె.సీతారాంమోహనరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ కోన అప్పారావు తెలిపారు. సీతారాంమోహనరావు కుమార్తె చెల్లూరి కుమారిధనలక్ష్మికి వివాహం చేశాడు. ధనలక్ష్మి భర్తతో వరకట్నం కోసం వేధించడంతో కుమారునితో కలిసి తండ్రి వద్ద ఉంటోంది. గత నెల 30న చెల్లూరి వీరేంద్రకుమార్, సురేంద్ర కలిసి సీతారాంమోహనరావు ఇంటికి వచ్చారు. తలుపులు బాది బూతులు తిట్టి చంపేస్తానని బెదిరించారు. దీంతో రావు భయంతో కేకలు వేశారు. చుట్టుపక్కలవారు వచ్చేసరికి పారిపోయారు. దీనిపై ఆయన పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రూ.6.50 లక్షల సొత్తు చోరీ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక శెట్టి బలిజ కళ్యాణమండపం సమీపంలోని ఆళ్లూరు మునిలక్ష్మి నారాయణ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు రూ.6.5 లక్షల విలువైన సొత్తును చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లక్ష్మీ నారాయణ ఇంటివద్ద బట్టల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నారు. ఈ నెల ఒకటవ తేదీన తన బావమరిది ఉద్యోగ విరమణ కార్యక్రమం కోసం హైదరాబాదుకు వెళ్లారు. ఇంటి పక్కనే వుంటున్న నారాయణ సోదరుడు గురునాథం ఈ నెల 3న ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని ఫోనులో సమాచారం ఇచ్చాడు. నారాయణ ఈ నెల 4న ఉదయం వచ్చి చూడగా ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో రూ.70 వేల నగదు, రూ.5.82 లక్షల విలువ చేసే బంగారు, వెండి వస్తువులు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మహిళ అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్



అమలాపురం రూరల్ మండలం తాండవపల్లికి చెందిన గుత్తుల పద్మ(42) అదృశ్యమైనట్టు నాగజమున ఫిర్యాదు మేరకు అమలాపురం తాలూకా పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఆమె సుమారు 5 అడుగుల 3అంగుళాలు పొడవు, చామన చాయలో ఉంటుందన్నారు. అదృశ్యమైన సమయంలో పసుపు రంగు చీరను కట్టుకుందని తెలిపారు. పద్మ ఆచూకీ ఎవరికైనా తెలిస్తే 9440796562, 9440796525 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.



ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్న ఎంపిపి సునీత తదితరులు

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ఉచిత సేవలు అందుతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి రాయుడు సునీత అన్నారు. మంగళవారం ఇంజరంలో సర్పంచ్ ముద్దన వెంకట శివరాం ప్రసాద్ అధ్యక్షత జగనన్న సురక్ష సభను నిర్వహించారు. ఎంపిపి ముఖ్యఅతిథిగా హాజరై 426 మందికి మంజూరైన ధ్రువీకరణ పత్రాలను ఒదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, ప్రత్యేక అధికారి లక్ష్మీనరసయ్య, దున్న శ్రీకాంత్, ఎంపిటిసి సభ్యులు కె.కిరణ్‌కుమారి, పెయ్యల కొండబాబు, మల్లేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు సుధారాణి, ప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

వివిధ కోర్టు కేసులకు లోక్ అదాలత్‌లో సత్వర పరిష్కారం దొరుకుతుందని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చిన్నచిన్న సమస్యలతో కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగి విలువైన సమయాన్ని, ధనాన్ని కక్షిదారులు వెచ్చిస్తున్నారన్నారు. ఇరు పార్టీలను నొప్పించకుండా తీర్పు వెలువరించే ఒక మహత్తరమైన ప్రక్రియ లోక్ అదాలత్ అన్నారు. ఈ నెల 22న జరుగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పట్నాయక్ తెలిపారు. అడబాల రత్నప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో చూడు గేదె మృత్యువాత

ప్రజాశక్తి - గండేపల్లి

ఉప్పలపాడు గ్రామ సరిహద్దుల్లో హైవే పక్కన విద్యుదాఘాతానికి గురై చూడె గేదె మృత్యువాత పడింది. ఉప్పలపాడుకు చెందిన ఇనకోటి స్వామి గేదెలను మేపుకొని జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలానే మంగళవారం ఉదయం హైవే పక్కన ఉన్న ఖాళీ ప్రదేశానికి మేతకోసం తీసుకెళ్లాడు. మెయిన్ బాక్స్ కరెంటు స్తంభం ఉన్న ప్రదేశంలో మేతకు మేస్తుండగా గేదె విద్యుదాఘాతానికి గురై చనిపోయింది. ఈ గేదె విలువ రూ.90 వేలు ఉంటుందని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ సుప్రియ, ఎలక్ట్రికల్ ఎఇ సునీత ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తనకు న్యాయం చేయాలని రైతు వారిని వేడుకొన్నాడు.

యానాం వార్తలు



కాలువను పరిశీలిస్తున్న ఆర్ఎఒ

ఫ్రెంచ్ లింకింగ్ ఛానల్ పరిశీలన

నల్ల చెరువు తదితర మంచినీటి చెరువుల్లో పూర్తిస్థాయిలో నీరు లేకపోవడంతో మంగళవారం ఆర్ఎఒ మునిస్వామి పిల్లంకలో ఉన్న ఫ్రెంచ్ లింకింగ్ ఛానల్‌ను పరిశీలించారు. నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని పిడబ్ల్యూడి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇఇ వీర సెల్వం, జెఇ యాళ్ల వీరాస్వామి, జ్యోతిరాజు పాల్గొన్నారు.



అల్లూరి జయంతిలో పాల్గొన్న ఆర్ఎఒ, ఇతర అధికారులు, యువకులు

ఘనంగా అల్లూరి జయంతి

అల్లూరి సీతారామరాజు జయంతిని, వివేకానంద, పింగళి వెంకయ్య వర్థంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న వారి విగ్రహాలకు ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, సిఐ షణ్ముగం, ఎస్‌ఐ నూకరాజు, దాట్ల దేవదానం రాజు తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎంపీ వంగా గీత

అంగన్‌వాడీల సేవలను ఎనలేనివి

ప్రజాశక్తి - జగ్గంపేట

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సేవలను ఎనలేనివని ఎంపీ వంగా గీత అన్నారు. జగ్గంపేట ఐసిడిఎస్ కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. సిడిపిఒ పూర్ణిమ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడారు. అంగన్‌వాడీల సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ జిల్లాల విభజనకు ముందు అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయాలు దూరంగా ఉండేవన్నారు. ప్రసుత్తం వీటిని నియోజకవర్గానికి తీసుకొచ్చారనానరు. అన్ని రకాల సదుపాయాలు జగ్గంపేట సిడిపిఒ కార్యాలయంలోనే ఉంటాయన్నారు. కాకినాడ పిఒ ప్రవీణ మాట్లాడుతూ గతంలో కంటే మెరుగైన మెనూను ప్రభుత్వం గర్భిణులు అందిస్తుందనానరు. జగ్గంపేట సిడిపిఒ పూర్ణిమ మాట్లాడుతూ కార్యాలయంలో చాలా వరకూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ వన్ సూపర్‌వైజర్ సునీత, సూపర్‌వైజర్లు అమ్మాజీ, పోచమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



జిజిహెచ్‌కు 78 యూనిట్ల రక్తం దానం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పారిశుధ్య, సెక్యూరిటీ కాంట్రాక్టర్ గోకేడ రాంబాబు కుమార్తె, దివంగత స్వర్ణ భారతి జయంతి సందర్భంగా పలువురు మంగళవారం జిజిహెచ్‌కు 78 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. రక్తదాతలకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమలత దేవి, డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ రమేష్, ఆర్ఎంఒ రాహుల్ తదితరులు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి, 300 మంది రోగులకు ఉచితంగా భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో గోకేడ రాంబాబు, ముమ్మిడి విష్ణు పాల్గొన్నారు.

సబ్సిడీపై టమాటా అందజేత

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పెరుగుతున్న టమాటా రేటును దృష్టిలో పెట్టుకుని సబ్సిడీతో కేజీ రూ.50లకు టమాటాను అందిస్తున్నామని కాకినాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఉన్న రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన సబ్సిడీ టమాటా విక్రయ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతుబజార్ ఎస్టేట్ అధికారులు గోవిందరాజులు, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఉన్నత శిఖరాలకు చేరాలని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి ఎస్‌వి.సత్యనారాయణరెడ్డి అన్నారు. ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మంగళవారం ఆయన సాధారణ తనిఖీలు నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డితో కలసి ఆయన కళాశాలలో తరగతి గదులను సందర్శించి, నూతన అడ్మిషన్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సదుపాయాలను విద్యార్థులు వినియోగించుకుంటూ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఉత్తీర్ణత సాధించాలన్నారు. అలాగే కళాశాల అభివద్ధి నిమిత్తం జరుగుతున్న నాడు - నేడు పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటుగా కళాశాల కమిటీ సభ్యులు సమకూర్చి అందజేసిన నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న సత్యనారాయణరెడ్డి

జగన్ పాలనలో అన్నదాతలకు కష్టాలు

ప్రజాశక్తి -కరప

జగన్ పాలనలో రైతులు నష్టాలు, అప్పుల్లో నిండా మునిగిపోయారని మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి అన్నారు. వేములవాడ శివారు సిరిగలపల్లి లంక గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కష్టాలను అడిగి తెలుసుకున్నారు. మేనిఫెస్టో కరపత్రాలను పంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మాజీ సభ్యులు బుంగా సింహాద్రి, క్లస్టర్ ఇన్‌ఛార్జి పలివెల జానకిరామయ్య, నాయకులు పెంకే దుర్గారావు, అనుసూరి శ్రీను, గుత్తుల నాగేశ్వరరావు, నాగం బాబులు, పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఆలమూరు

పెనికేరు గ్రామ శివారు ఒఎన్‌జిసి రిగ్ వద్ద నుండి గుమ్మిలేరు వరాల కాలువ వరకు సాగునీరు అందించే ప్రధాన పంట కాలవ పూడికతీత పనులను గ్రామ సర్పంచ్ వనెం చిన్నావతి జార్జిబాబు ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర ఉన్న ఈ పంట కాలువలో భారీ ప్రోక్లైన్ సహకారంతో పనులు చేపట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని ఆనుకుని ఉన్న పంట కాలువ కొన్ని దశాబ్దాలుగా 500 ఎకరాల పంట భూమికి సాగునీరు అందిస్తుందన్నారు. గత కొంతకాలంగా డంపింగ్ యార్డ్ నుండి కోడు కాలువ ద్వారా వస్తున్న చెత్త పేరుకుపోయి నీరు ముందుకు ప్రవహించకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల కోరిక మేరకు తమసొంత నిధులతో పనులు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

వైద్యం కోసం ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరుకు చెందిన రెడ్డి బుల్లబ్బు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ గుణ్ణం రాంబాబు దాతల సహకారంతో పాటుగా తన వంతు సహాయాన్ని కలిపి రూ.20 వేలను మంగళవారం బాధితునికి అందించారు. అలాగే ఆ కుటుంబానికి అండగా నిలబడడానికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి చేయూతని అందించాలని ఆయన కోరారు.

శరీర దృఢత్వానికి వ్యాయామం దోహదం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

శరీర దృఢత్వానికి వ్యాయామం ఎంతగానో దోహదపడుతుందని ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ అనసూరి నరసింహమూర్తి అన్నారు మంగళవారం ఆయన లొల్లలో మెయిన్ పాఠశాల భవిత సెంటర్లో ప్రత్యేక ప్రతిభావంతులు గల వికలాంగులకు వ్యాయామం చేయించి తల్లిదండ్రులు వారిపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించి వారితో ఎలా మెలగాలో తెలియజేశారు

టిడ్కో గృహాల అమ్మకాలు చెల్లవు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక గొల్లపుంత కాలనీలోని టిడ్కో గృహాల అమ్మకాలు చెల్లుబాటు కాదని వాటిని అమ్మినా కొనుగోలు చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ త్రిపర్ణ రామ్‌కుమార్ అన్నారు. లావాదేవీలు జరిపిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అంతేకాకుండా ఫ్లాట్స్ స్వాధీనం చేసుకుంటామన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి-మండపేట

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. మంగళవారం మండపేట పట్టణంలోని28వ వార్డులో కౌన్సిలర్ మొండి భవాని మురళితో కలిసి రాణి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలు పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. దోమలు, క్రిమి కీటకాలు ప్రబలకుండా ఉండేందుకుగాను ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువలేకుండా చూసుకోవాలన్నారు. పారిశుధ్యంపై ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, వైస్ ఛైర్‌పర్సన్ పిల్లి గణేశ్వరరావు, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, యరమాటి వెంకన్నబాబు, ఇన్‌స్పెక్టర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ పనుల తనిఖీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నగరంలో 8వ వార్డులో జరుగుతున్న శానిటేషన్ పనులను అదనపు కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు మంగళవారం తనిఖీ చేశారు. కొన్నిచోట్ల చెత్త తొలగింపులో సిబ్బంది అలసత్వాన్ని గుర్తించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తడి పొడి- చెత్తను వేర్వేరుగా ఇవ్వాలన్నారు. సేకరించిన చెత్తను విభజించి హూపర్ టిప్పర్ వాహనాల్లో తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం కూడా చెత్త సేకరణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఆ మేరకు చెత్తను సేకరించే ఏజెన్సీకి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంహెచ్‌ఒ పృథ్వీచరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ టి.ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రోశయ్య జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం



రోశయ్య జయంతిలో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ నాయకులు, సభ్యులు

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 90వ జయంతిని మంగళవారం జిల్లాలో పలుచోట్ల నిర్వ హించారు. **కాకినాడ** వైఎంవిఎ హాల్లో వైఎంవిఎ అధ్యక్షుడు లింగమల్లు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రోశయ్య జయంతిని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ది గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పెద్ది రత్నాజీ మాట్లాడారు. రోశయ్య ఆంధ్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారన్నారు. ఆర్థిక మంత్రిగా 15 సార్లు రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఒకే ఒక ఆర్థిక మంత్రి రోశయ్య అన్నారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దంగేటి ప్రసాద్, వి.ఆనంద్, బాదం మధు , సిరి శ్రీనివాస్, సాయిరాం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **గండేపల్లిలో** ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రోశయ్య జయంతిని నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షులు కొత్త చిన్నవీరభద్ర రావు ఆధ్వర్యంలో జడ్‌పి హైస్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 400 మంది పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి రోశయ్య చేసిన కృషిని వివరించారు. ఆర్యవైశ్యులకు సంబంధించిన ఏ విషయమైనా వెంటనే స్పందించే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్య వైశ్య సంఘం వాలంటరీ కమిటీ సభ్యులు సాయి, సంఘం నాయకులు మండవిల్లి సుబ్బారావు, కోటేశ్వరరావు, ఎం.వెంకటరత్నం, వి.బాబ్జి, బత్తుల నానాజీ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. **కాజులూరు** లక్ష్మీ జ్యూయలర్స్ ప్రాంగణంలో రోశయ్య జయంతిని నిర్వహించారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు వరదా శేషారావు, కార్యదర్శి బలభద్రుని మల్లేశ్వరరావు కార్యవర్గ సభ్యులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వరద శేషారావు మాట్లాడుతూ రోశయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె.రాజా, పి.సూర్యనారాయణమూర్తి, బి.శ్రీనుబాబు, కె.సీతారామం, ఎన్.శ్రీనివాస్, బి.నారాయణ పాల్గొన్నారు

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

చొల్లంగి పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో 15 ఏళ్లుగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించామని ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్‌కుమార్ తెలిపారు. కాలనీలో రూ. 28 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంకును ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల ముందు కాలనీ సందర్శించినప్పుడు ప్రజలు చెప్పిన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఒక్కొక్కటిగా పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి డి.సాగర్, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, దున్న జనార్ధనరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జగన్‌తోనే ప్రజా సంక్షేమం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా సంక్షేమం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మంగళవారం 3వ వార్డులో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలన్నీ అర్హులందరికీ అమలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, గృహ సారథులు, కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో :: కాకినాడ
ఓ.ఎస్.నెం. 82/2007

బిట్వీన్:
పాలకుర్తి సుబ్బారావు (డైడ్) వగైరాలు ...వాదులు

అండ్

వి.అన్నపూర్ణమ్మ వగైరా ...ప్రతివాదులు

టు: డి-25: మండా రమ్య, తండ్రి: లేటు మండా పార్వతీశం, డో.నెం. 3-65/2ఎ, మధురా నగర్, కాకినాడ.

పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు శ్రీ కోర్టు వారు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందుచే శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సమన్లు జారీ చేయమని ఆర్డరు వేయుచూ దావా ది.17-07-2023 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. కావున మీరు వాయిదా రోజు అనగా **ది.17-07-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు శ్రీ కోర్టు వారు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు విన్నవించుకొనవచ్చును.** లేనిచో మీ పరోక్షమందు తీర్మానింపబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఉప్పులూరి రామారావు
కాకినాడ, అడ్వకేట్, కాకినాడ.
01-7-23. సెల్: 99490 45514

ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 229/2022

బిట్వీన్:
మద్దూరి వెంకట రమణ ...వాది

మరియు

దాసరి రాంబాబు, తండ్రి: వీర్రాజు, రెసిడెంట్ ఆఫ్ డో.నెం. 6-24, మార్కెట్ వీధి, జగ్గంపేట టౌన్ & మండల్, కాకినాడ జిల్లా. ...ప్రతివాది

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీపై వాది దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపియున్ననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున వాది కోరిక మేరకు శ్రీ కోర్టు వారు మీకు ఈ పబ్లికేషన్ రూపంలో దావా నోటీసులు అందజేయమని ఆర్డరు వేసియున్నారు. సదరు కేసు **ది.14-07-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. పై తేదీన కోర్టు యందు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని ఉదయం గం॥ 10:30 ని॥లకు కోర్టు ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియపరచుకోవలెను.** లేనిచో మీ పరోక్షమున దావా పరిహారములు పరిష్కరించబడును.

షేక్ వల్లీబాబు
సెల్: 99480 12322
కాపిశెట్టి శ్రీనివారావు
పెద్దాపురం, సెల్: 99481 32846
05-7-23. న్యాయవాదులు, పెద్దాపురం.

ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 229/2022
ఐ.ఎ.నెం. 202/2022

బిట్వీన్:
మద్దూరి వెంకట రమణ ...వాది

మరియు

దాసరి రాంబాబు, తండ్రి: వీర్రాజు, రెసిడెంట్ ఆఫ్ డో.నెం. 6-24, మార్కెట్ వీధి, జగ్గంపేట టౌన్ & మండల్, కాకినాడ జిల్లా. ...ప్రతివాది

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీపై వాది దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపియున్ననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున వాది కోరిక మేరకు శ్రీ కోర్టు వారు మీకు ఈ పబ్లికేషన్ రూపంలో దావా నోటీసులు అందజేయమని ఆర్డరు వేసియున్నారు. సదరు కేసు **ది.14-07-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. పై తేదీన కోర్టు యందు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని ఉదయం గం॥ 10:30 ని॥లకు కోర్టు ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియపరచుకోవలెను.** లేనిచో మీ పరోక్షమున దావా పరిహారములు పరిష్కరించబడును.

షేక్ వల్లీబాబు
సెల్: 99480 12322
కాపిశెట్టి శ్రీనివారావు
పెద్దాపురం, సెల్: 99481 32846
05-7-23. న్యాయవాదులు, పెద్దాపురం.

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
O.S. No. 316/2022

Between:
Gummella Akhilandeswari, W/o. (late) Venugopal, Hindu, aged 47 years, House wife, D.No. 31-4-10/1, Dulla Street, Rangayyanaidu Street, Kakinada. ***...Plaintiff***

AND

Gullapudi Sivananda Kiran, S/o. late G.N.V.N.S.Vara Prasad, Hindu, aged 46 years, Business, D.No. 28-7-52/P, Chitturi vari Street, Kakinada. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 14-7-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎస్.వి.ఎస్.కృష్ణప్రసాద్
రాజమండ్రి ఎన్.ఎస్.గణేష్
03-7-2023 అడ్వకేట్స్, రాజమండ్రి

పత్రికా ప్రకటన (శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
మహారాజశ్రీ రామచంద్రాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 37/2018

Between:
Ramesh Kumar ***...Plaintiff***

AND

Gubbala Srinivasa Rao ***...Defendant***

Defendant
Gubbala Srinivasa Rao, S/o. Subbarao, Age 37 Years, Hindu, R/o. Vegayammapeta, Ramachandrapuram Mandal, E.G.Dist., RC Puram D.M.C.

పై నెంబరు గ్రంధములో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై దావాను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యాయములు సమన్లు కోర్టు నుండి పంపగా మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు అమలు జరుపుటకు **ది.10-07-2023వ తేదీన వాయిదా వేసియున్నారు.** కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుట ది.10-07-2023వ తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేని ఎడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చేయ్యగలరు.

K.GOVINDA RAJULU
Advocate, Kunduru,
రామచంద్రాపురం, K.Gangavaram Mandal.
03-07-2023. Cell: 98664 70830

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా అండ్ సెషన్సు జడ్జి వారి కోర్టులో
O.S.No. 13 of 2023

Between:
కుర్మా మార్తాండ ప్రభాకరరావు & అదర్సు ...వాదులు

AND

కుర్మా నాగరత్నం ...ప్రతివాది

TO: ప్రతివాది:
Smt. Kurma Nagaratnam, W/o. K.V.K.Suryam, Opp. Polalamma Temple, C/o. Donnthamsetty Bullibabu House, Jagannapeta, H/o. Mogalikuduru, Mamidikuduru Mandal, Razole JCJ Court Limits, Dr.B.R.Ambedkar Konaseema Dist, Erstwhile E.G.Dt.

పై నెంబరు దావాలో ప్రతివాది కుర్మా నాగరత్నం అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా మీకు పై నెంబరు దావాలో దావా నోటీసులు పంపించిన సదరు నోటీసులు మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందు శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా మీరు **ది.10-07-2023వ తేదీ పగలు 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు ఏమయినా ఉన్నచో తెలియజేసు కోవలసిందిగా మీకు ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది.** మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

//By Order Of The Hobourable Court//

M.RAVI RAM
SMT. M.SRIDEVI
Advocates, Razole.

మహారాజశ్రీ రాజోలు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: రాజోలు
ఓ.ఎస్.నెం. 52/2023

మధ్య:
గుల్లింక మురళీ వెంకట సత్యనారాయణ ...వాది

మరియు

1) మల్లాడి రాజమ్మ
2) పొన్నమండ భవాని
3) జగతాని రాంబాబు
4) కొల్లు యమునా దేవి
5) జగతాని సత్యనారాయణ ...ప్రతివాదులు

ప్రకటన

3వ ప్రతివాది: జగతాని రాంబాబు, తండ్రి: జగతాని సత్యనారాయణ, డో.నెం. 1-55/1, గూడపల్లి, మలికిపురం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

5వ ప్రతివాది: జగతాని సత్యనారాయణ, తండ్రి: లేటు స్వాములు, డో.నెం. 1-55/1, గూడపల్లి, మలికిపురం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా 3వ మరియు 5వ ప్రతివాదులు అయిన మీకు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, సదరు పై నెంబరు దావాలో 3వ మరియు 5వ ప్రతివాదులు అయిన మీరు పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు **ది.18-08-2023వ తేదీన హాజరయ్యి మీ ఆక్షేపణలు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని తెలియపరచుకొనవలెను.** అటుల కాని ఎడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీసుకొను చర్యలకు, మీరు బాధ్యులగుదురు అని ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

రాజోలు, పొన్నాడ సూర్యారావు
3-7-23. వాది తరపు న్యాయవాది.